## ఎంబిబిఎస్ ఉచిత సీటు సాధించిన కందుకుల మనోజ్ కు సన్మానిస్తున్న లయన్స్ క్లబ్.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



కామారెడ్డి బీర్కూర్ మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన కందుకుల శంకరప్ప కుమారుడు మనోజ్ ఆసిఫాబాద్ కొమరంబీ జిల్లా ఎంబీబీఎస్ కళాశాల లో ఉచిత సీటు సంపాదించిన ఆయనకు బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్టు బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేకల గాలయ్య,కొట్టూరి సంతోష్ కిషోర్ దాస్ మేకల విట్టల్ రషిద్ కార్తీక్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ కమిషనర్ జె. అరుణశ్రీ

గోదావరిఖని టౌన్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ మహానీయుని చిత్రపటానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు ఎ సి పి శ్రీ హరి రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు ఎ ఇ తేజస్విని, టి పి ఎస్ నవీన్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ మెప్మా టి ఎం సి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ వి. వి. యు

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):




జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుంచి 16వ తేదీ వరకు పలు చైతన్య కార్యక్రమాలు ప్రతిరోజు జిల్లాలో ఉన్న వివిధ గ్రామాలలో ప్రపంచ ఆహార దినోత్సవం కాదు ప్రపంచ ఆకలి దినోత్సవం గా ప్రకటించాలని అనే కార్యక్రమానికి సంబంధించిన 16 రోజులు కార్యక్రమాన్ని జిల్లా ఎడ్ కోటర్స్ లో తేదీ ఒకటి 10 2025 రోజున రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది.కానీ ఆరోజు నుండి ఈరోజు వరకు మా యొక్క కార్యక్రమం సునీత గోవిందు సరోజమ్మ విములమ్మ ప్రమీల తిరుమలేష్ గోవిందు రాముడు లక్ష్మన్న వెంకటేశు రాజు నరసయ్య గోపాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని మంగళవారం కొండాపురం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ: ప్రపంచానికి రామాయణ ఇతిహాసాన్ని అందించిన మహర్షి వాల్మీకి, వేటగాడైన వాల్మీకి రామనామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన తీరు అందరికీ ఆదర్శనీయమని కొండాపురం గ్రామ పెద్దలు కొనియాడారు. అదే విధంగా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ వాల్మీకి మహర్షి దీవెనలు ఆశీస్సులు ఉండాలి అని కొండాపురం గ్రామ పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు!!

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని పరామర్శించిన చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి





తెలంగాణ, స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అమ్మ కాంతమ్మ మూడు రోజుల క్రితం స్వర్గస్తులయ్యారు హనుమకొండలోని వారి నివాసంలో దొంతి మాధవ రెడ్డి నీ పరామర్శించి కాంతమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి వారి ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని వేడుకుంటూ నివాళులర్పించడం జరిగింది. 16వ డివిజన్ ధర్మారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో నిర్వహించే భవాని అమ్మవారి ముక్కుపుడక వేలంపాట ఈసారి విశేషంగా జరిగింది. ఈ వేళ పాట కార్యక్రమంలో వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి పాల్గొని అమ్మవారి ముక్కుపుడకను రూ.40,100/-కి కైవసం చేసుకున్న ముక్కుపుడకని ఇనుగాల స్వగృహానికి వెళ్లి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలిపినారు.??

## పలు గ్రామంలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):

రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి నేటి సమాజానికి ఆదర్శనీయుడని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి జయంతిని పురస్కరించుకుని గద్వాల,ధరూర్ మండలం నల్లగుంట కాలనీ, గొనుపాడు పార్చర్ల మన్నాపురం గ్రామంలో వాల్మీకి విగ్రహానికి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు ని వాల్మీకి నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. వాల్మీకి మహర్షి ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలన్నారు.ఈ



కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి కోటేష్ రాజారెడ్డి చిన్నపాడు అంజనేయులు వెంకటేష్ నాయుడు శేఖర్ నాయుడు అంజి తిరుమలేష్ రాము ఆంజనేయులు మరియు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**గువ్వలదిన్నె జంబయ్య మాదిగ, కే టి దొడ్డి మండల.**
**ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి**

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):

సుప్రీంకోర్టులో ఓ కేసు నిమిత్తమై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఓ వ్యక్తి అనూహ్యంగా సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నావంటూ చెప్పుతో దాడి చేయడానికి పాల్పడడం హేయమైన చర్య అని గువ్వలదిన్నె జంబయ్య మండిపడుతూ, తీవ్రంగా ఖండించారు.దాడికి పాల్పడిన వ్యక్తి తన సనాతన ధర్మం పై జస్టిస్ గవాయ్ పట్ల ఏదైనా ఇబ్బంది కలిగించివుంటే చట్టప్రకారంగా కోర్టులోనే పిటిషన్ వేసి పోరాడలే కానీ ఇలా పిరికివాడిలా చేతకానితనంలా చట్టాలను తుంగలో తొక్కుతూ,దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఈ విధంగా దాడికి పూనుకోవడం సరికాదన్నారు. భారత న్యాయవ్యవస్థకే అవమానం అని అన్నారు.సుప్రీంకోర్టులో ఇంత జరిగినా కానీ మిగతా కేసు విషయంపై మీ వాదనలు వినిపించండి అంటూ లాయర్ల ను సూచిస్తూ ఇలాంటివి నాపై ఏమాత్రం ప్రభావితం చేయవని చెప్పడం అంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ కి చట్టం పట్ల,విధి నిర్వహణ పై గొప్ప నిబద్ధత అని అన్నారు.ఇలాంటి సంఘటనలు మరోసారి



పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టాలని గువ్వలదిన్నె జంబయ్య డిమాండ్ చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

**- విజయశాంతి**

తెలంగాణ, స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తేలడంతో టిఆర్ఎస్ పార్టీ అనైతిక అవగాహన కుదుర్చుకునేందుకు కుట్రలు చేస్తున్నట్లు తెలుస్తున్నాయి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి పోటీ చేస్తున్న కారణంగా కమలం పార్టీతో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ మిత్ర బృందం కోసం ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది బిజెపి ఈ ఉపఎన్నికలో డమ్మీ అభ్యర్థిని పరిలోకి దింపి తన రహస్య మిత్ర పక్షమైన బిఆర్ఎస్ ను గెలిపించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది పైకి బిజెపి మద్దతు ఇస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన రహస్యంగా బిఆర్ఎస్ గెలుపు కోసం తెలుగుదేశం కార్యకర్తలు పనిచేయాలని సందేశం పంపినట్లు వార్తలు వస్తున్నాయి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగో కాంగ్రెస్ గెలుస్తుంది కాబట్టి ఆ విజయ అవకాశాల్ని దెబ్బతీయాలని కుట్రతో టిడిపి మద్దతు బిఆర్ఎస్ లభించే విధంగా బిజెపి రహస్య అవగాహన కుదుర్చుకున్నట్లు సమాచారం అందుతుంది ఇలా కాంగ్రెస్ ను దెబ్బ కొట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం తెలుస్తా ఉన్నది బిఆర్ఎస్, బిజెపి, తెలుగుదేశం, పార్టీల అవకాశవాద రాజకీ



యాల్ని జూబ్లీహిల్స్ ఓటర్లకు వివరించే బాధ్యతను బాధ్యతను స్థానికంగా ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని కోరుకుంటున్నాము కోరుకుంటున్నాము జై కాంగ్రెస్.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఘనంగా జన్మదిన వేడుకలు

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):



స్థానిక గోదావరిఖని చౌరస్తాలో రామగుండము ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు బొంతల రాజేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో వారికి శాలువాలు కప్పి జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కట్ చేసి అనంతరం గ్రేట్ సహాయంతో గజమాల తో వారికి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలి అంటూ శుభాకాంక్షలు తెలియజేసిన రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## రేపు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**దోమ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్**

పరిగి, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు దోమ,పరిగి రోడ్ లోని ఎస్.జీ గార్డెన్ లో బీఆర్ఎస్ దోమ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామనీ దోమ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డితో పాటు మండల మాజీ ప్రజాప్రతినిధులు సైతం హాజరు అవుతారన్నారు.కావున దోమ మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు హాజరై స్థానిక సంస్థల ఎన్నికలపై జరిగే చర్చలో పాల్గొనాలని ఆయన కోరారు.....

## రెచ్చిపోతున్న వీధికుక్కలు

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామం లో వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. ఇటీవల నలుగురు గ్రామస్థులను కరిచి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. మంగళవారం రోజు ఓ వృద్ధురాలికి కుక్కలు గాయపరిచినట్టు గ్రామస్థులు తెలిపారు. ఇంత జరిగిన అధికారులు స్పందించకపోవడం పై గ్రామస్థులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పుడైనా అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

